క్లుప్తంగా

ఇంటి పట్టాల కోసం నిరసన



మోకాళ్లపై నిలబడి నిరసన తెలుపుతున్న దళితులు

బుచ్చినాయుడుకండ్రిగ: మండలంలోని కనమనంబేడు దళితులు తహసీల్దార్ కార్యాలయం వద్ద చేపట్టిన రిలే నిరాహారదీక్షలో భాగంగా నాలుగో రోజు శనివారం మోకాళ్లపై నిలబడి నిరసన తెలిపారు. వారు మాట్లాడుతూ కనమనంబేడు రెవెన్యూలోని 252, 253, 254 సర్వే నంబర్లలోని ప్రభుత్వ భూములను ఇంటి స్థలాల కోసం స్వాధీనం చేసుకున్నామని, వాటికి వెంటనే పట్టాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి ధర్మయ్య, గ్రామస్తులు రమణయ్య, సుబ్రమణ్యం, వీరాస్వామి, మణి, గురమ్మ పాల్గొన్నారు.

వాడీవేడిగా మండల మీట్



అధికారులను ప్రశ్నిస్తున్న సర్పంచ్ రవిరెడ్డి

సత్యవేడు: మండల పరిషత్ కార్యాలయంలో శనివారం వాడీవేడిగా మండల సర్వ సభ్య సమావేశం జరిగింది. ఎంపీపీ వి.ప్రతిమ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు ఏ. రవిరెడ్డి మాట్లాడుతూ అధికారిక కార్యక్రమాలకు సర్పంచ్‌లను ఎందుకు పిలవడం లేదని ప్రశ్నించారు. తమ పదవీకాలం ముగిసిపోయిందని భావిస్తున్నారా అంటూ మండిపడ్డారు. దీనిపై ఎంపీడీఓ స్పందిస్తూ సర్పంచ్‌లను గౌరవిస్తామని, మరోసారి పొరబాట్లు జరగకుండా చూసుకుంటామని తెలిపారు. ఎంపీపీ మాట్లాడుతూ సభ్యులు ప్రస్తావించే సమస్యలను పరిష్కరించే దిశగా అధికారులు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. సమావేశంలో సర్పంచ్ గోవిందస్వామి, ఎంపీడీఓ చంద్రశేఖర్, ఎంఈఓ రవి, కో–ఆప్షన్ సభ్యులు మస్తానీ, పీఆర్ ఏఈ ఇబ్రహీంఖాన్, ఏపీఓ కృష్ణయ్య, సుబ్రమణ్యం,డాక్టర్ దయాకర్, ఏఈ భానుప్రకాష్ ఏఓ మురళి పాల్గొన్నారు.

వైభవంగా ఊంజల్‌సేవ



విశేషాలంకరణలో దేవదేవేరులు

నారాయణవనం: పద్మావతీ సమేత కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం సాయంత్రం వైభవంగా ఊంజల్‌సేవ నిర్వహించారు. అనంతరం తిరుచ్చి వాహనంపై శ్రీదేవి భూదేవీ సమేత కల్యాణ వెంకటేశ్వర స్వామిని కొలువుదీర్చి ఊరేగించారు. ఆలయ అధికారులు నాగరాజు, భరత్, ప్రధాన అర్చకుడు శ్రీధరభట్టాచార్య పాల్గొన్నారు.

శాస్త్రోక్తంగా శనీశ్వరస్వామికి తైలాభిషేకం



ప్రత్యేక అలంకారంలో శనీశ్వరస్వామి

శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన శనీశ్వరస్వామికి శనివారం శాస్త్రోక్తంగా ప్రత్యేక పూజలు చేశారు. స్వామివారికి నువ్వుల నూనె, మంచినూనె, పాలు, పెరుగు, చందనం, నారికేళం, కలశ జలాలతో అభిషేకం చేశారు. అనంతరం స్వామివారిని పలు పుష్పాలతో విశేషంగా అలంకరించారు. విశేష పూజలు నిర్వహించి ధూప, దీప నైవేద్యాలు సమర్పించారు. భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో ఆలయ అధికారులు, అర్చకులు పాల్గొన్నారు.



ప్రతిజ్ఞ చేయిస్తున్న తహసీల్దార్



మొక్క నాటుతున్న ఎంఈఓ మునిసుబ్రమణ్యం



పోలీసుస్టేషన్ ఆవరణను శుభ్రం చేస్తున్న ఎస్‌ఐ, సిబ్బంది



గుత్తివారిపల్లిలోని ఎస్‌డబ్ల్యూపీసీ కేంద్రంలో గోపీచంద్

రసాభాసగా స్వర్ణాంధ్ర

- రేణిగుంటలో అధికారులను నిలదీసిన స్థానికులు
- పలుచోట్ల ప్రతిజ్ఞలు, ర్యాలీలు

రేణిగుంట (శ్రీకాళహస్తి రూరల్): ప్రతి నెలా మూడో శనివారం నిర్వహిస్తున్న స్వర్ణాంధ్ర–స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం రేణిగుంట పంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమం రసాభాసగా ముగిసింది. సర్పంచ్ నగేషం అధ్యక్షతన స్వర్ణాంధ్ర– స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్లాస్టిక్ నివారణపై ఈవో మాట్లాడుతూ పంచాయతీ అధికారులు సచివాలయ సిబ్బంది పట్టణంలోని షాపుల వద్దకు వెళ్లి ప్లాస్టిక్ వాడకుండా మొదటి హెచ్చరిక జారీ చేయాలని సూచించారు. వారు వినని పక్షంలో ఒకటో తేదీ నుంచి జరిమానా వేద్దామని సభలో తెలపడంతో స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కనీసం వ్యాపారులకు, స్థానికులకు ఎటువంటి అవగాహన కల్పించకుండా వార్నింగ్ ఇద్దాం , జరిమానా వేస్తాం అనేది ఎంతవరకు సమంజసమని నిలదీశారు. ఈవోపీఆర్‌డీ ప్రభురావు కలగజేసుకొని నచ్చచెప్పడంతో స్థానికులు శాంతించారు. ఈవోపీఆర్డీ మాట్లాడుతూ స్వర్ణాంధ్ర–స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టిందని వాటిని ప్రజల్లోకి తీసుకువెళ్లాల్సిన బాధ్యత మనందరి పైన ఉందని అన్నారు. అవగాహనతోనే ప్లాస్టిక్ నివారణ సాధ్యమవుతుందని తెలిపారు. కార్యక్రమంలో ఎస్‌డబ్ల్యూపీసీ జిల్లా రీసెర్చ్ పర్సన్ భరత్ కుమార్, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ రవి పాల్గొన్నారు.



రేణిగుంట: ప్లాస్టిక్ నిషేధంపై ఈవో మణిని నిలదీస్తున్న స్థానికుడు

బాధ్యతగా పర్యావరణ పరిరక్షణ

బుచ్చినాయుడుకండ్రిగ: పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలని ఎంఈఓ–2 మునిసుబ్రమణ్యం కోరారు. శనివారం చిన్నపాలేడు ప్రాథమిక పాఠశాల అవరణలో మొక్కలు నాటారు. ఆయన మాట్లాడుతూ మొక్కలు నాటి వాటిని సంరక్షిస్తే ఎంతో మేలు చేకూరుతుందని తెలిపారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయిని శైలజ, ఉపాధ్యాయుడు ప్రభాకర్‌నాయుడు, సర్పంచ్ రత్నమ్మ పాల్గొన్నారు.

మహిళలతోనే స్వచ్ఛాంధ్ర సాధ్యం

రేణిగుంట (శ్రీకాళహస్తి రూరల్): స్వర్ణాంధ్ర–స్వచ్ఛాంధ్ర కార్యక్రమం విజయవంతం కావాలంటే ప్రధానంగా మహిళలతోనే సాధ్యమవుతుందని ఎస్‌ఆర్‌ఈజీఎస్ స్టేట్ క్వాలిటీ కంట్రోల్ అధికారి గోపీచంద్ అన్నారు. ప్రతి నెలా మూడో శనివారం నిర్వహించే స్వర్ణాంధ్ర–స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం రేణిగుంట మండలంలో ప్లాస్టిక్ నివారణపై సదస్సులు నిర్వహించి అవగాహన ర్యాలీలు చేశారు. గుత్తివారిపల్లి ఎస్‌డబ్ల్యూపీసీలో జరిగిన కార్యక్రమంలో గోపీచంద్ పాల్గొన్నారు. గ్రామంలో ఉపాధి హామీ పథకంలో జరిగిన వివిధ పనులను పరిశీలించారు. ఏపీఓ జ్యోతిశ్రీ, టెక్నికల్ అసిస్టెంట్లు మల్లేశ్వరి, లీల, జేఈ జయంతి, సెక్రటరీ అమ్ములు, చంద్రిక, సర్పంచ్ మంజుల, మునస్వామి నాయుడు పాల్గొన్నారు.

అవగాహన ర్యాలీ

మండలంలోని వెంకటాపురం పంచాయతీలో కార్యదర్శి హరి, సర్పంచ్ సుశీల ఆధ్వర్యంలో స్వర్ణాంధ్ర– స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎస్‌వీ ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులతో గ్రామంలో ప్లాస్టిక్ నివారణపై అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు.

పరిశుభ్రత.. అందరి బాధ్యత

బుచ్చినాయుడుకండ్రిగ: పరిసరాల పరిశుభ్రతను అందరూ బాధ్యతగా తీసుకోవాలని ఎంపీడీఓ త్రివిక్రమ్‌రావు కోరారు. స్వచ్ఛ ఆంధ్ర, స్వచ్ఛ దివస్‌లో భాగంగా శనివారం బుచ్చినాయుడుకండ్రిగ జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులతో కలసి ర్యాలీ నిర్వహించారు. ఎంపీడీఓ మాట్లాడుతూ ప్రజలకు తడి, పొడి చెత్తపై అవగాహన కల్పించాలని సూచించారు. చెత్తను వీధుల్లో పడేయకుండా పారిశుద్ధ్య కార్మికులకు అందించాలని స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఎంఈఓ రవీంద్రనాథ్, కార్యదర్శి సుబ్రమణ్యం, ఉప సర్పంచ్ మునిరాజా పాల్గొన్నారు.

పోలీసుస్టేషన్ వద్ద..

స్థానిక పోలీసుస్టేషన్ పరిసరాలను ఎస్‌ఐ విశ్వనాథనాయుడు ఆధ్వర్యంలో సిబ్బంది శుభ్రం చేశారు. చెత్త, చెదారాలను తొలగించారు. ప్రతి నెల మూడో శనివారం స్వచ్ఛాంధ్రలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఎస్‌ఐ పిలుపునిచ్చారు.

నారాయణవనం: సత్యవేడు మండల పరిషత్ కార్యాలయంలో స్వచ్ఛ ఆంధ్ర– స్వచ్ఛ దివస్ కింద ప్రత్యేక సమావేశం నిర్వహించారు. అనంతరం ర్యాలీ చేపట్టారు. ఎంపీపీ ప్రతిమా సుశీల్‌కుమార్, కో–ఆప్షన్ సభ్యులు మస్తానమ్మ, ఎంపీటీసీ సభ్యులు బాలయ్య, సరవన, సెల్వి, ఇంద్రాణి, సర్పంచులు రవిరెడ్డి, మధుబాల, గోవిందస్వామి, శేఖర్, శివరంజని పాల్గొన్నారు.

నారాయణవనం: పంచాయతీ కార్యాలయంలో స్థానికులు, మహిళలతో పరిసరాల పరిశుభ్రతపై ప్రతిజ్ఞ చేయించారు. తహసీల్దార్ జయరాములు, ఎంపీడీఓ గుణశేఖర్, పంచాయతీ కార్యదర్శి షణ్ముగం ఆధ్వర్యంలో ర్యాలీ చేపట్టారు.

వీధులు శుభ్రం చేయరే!

రేణిగుంట పంచాయతీలో అధికారుల తీరు దారుణంగా ఉంది. ప్రజలకు ఎటువంటి అవగాహన కల్పించకుండా ప్లాస్టిక్ వాడడంపై ఫైన్లు వేస్తామని ప్రకటించడం దారుణం. వీధుల్లో చెత్త, కాలువలు శుభ్రం చేయలేని అధికారులు ప్రజలను తప్పుపట్టడం ఎంతవరకు సమంజసం. ముందుగా ప్లాస్టిక్ వాడకంపై వ్యాపారులకు, ప్రజలకు అవగాహన కల్పించాలి. –త్యాగరాజు స్థానికుడు రేణిగుంట

దోమల నివారణకు చర్యలేవి

పంచాయతీలో ఎక్కడ చెత్త అక్కడే ఉంది. కాలువల్లో విపరీతంగా మురుగు ఉండడంతో దోమలకు కేంద్రంగా మారుతున్నాయి. ఎండాకాలం ఆరుబయటకు రావాలంటేనే దోమల బెడద విపరీతంగా ఉంది. దోమల నివారణకు ఏమి చర్యలు తీసుకున్నారో అధికారులు తెలియజేయాలి. అధికారులకు ఆదాయం పైన ఉండే శ్రద్ధ పారిశుద్ధ్య పనులుపై చూపించలేకపోవటం విడ్డూరంగా ఉంది.

–రాజేశ్వరి, ఎంపీటీసీ, రేణిగుంట



సత్యవేడులో ర్యాలీ నిర్వహిస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు



వెంకటాపురంలో ప్లాస్టిక్ నివారణపై అవగాహన ర్యాలీ



బీఎన్ కండ్రిగ: ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు, అధికారులు

పరీక్ష సామగ్రి పంపిణీ

రేణిగుంట (శ్రీకాళహస్తి రూరల్): విద్యతోనే అన్ని రంగాల్లో సమగ్ర అభివృద్ధి సుసాధ్యమని మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ప్రతినిధులు అన్నారు. రేణిగుంట విమానాశ్రయం సమీపంలోని ప్రభుత్వ గిరిజన సాంఘిక సంక్షేమ వసతి గృహంలోని 65 మంది పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష సామగ్రిని ఉచితంగా పంపిణీ చేశారు. మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో శనివారం ఎంఈఓలు ఇందిరాదేవి, రంగనాథ్ చేతుల మీదుగా పరీక్ష సామగ్రిని అందించారు. ఎంఈఓ ఇందిరాదేవి మాట్లాడుతూ పరీక్షల సమయంలో ఎటువంటి మానసిక ఒత్తిడికి లోనవ్వకుండా ఏకాగ్రతతో పరీక్ష రాయాలని అన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ హరిబాబు, మానవతా ప్రతినిధులు భార్గవ, మాధవ నాయుడు, సుకుమార్ రాజు, వేణుగోపాల్, పద్మనాభం తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు పరీక్ష సామగ్రి పంపిణీ చేస్తున్న మానవతా సంస్థ ప్రతినిధులు

రిజిస్ట్రేషన్ పూర్తయితేనే ట్రాక్టర్ డెలివరీ

శ్రీకాళహస్తి: వాహన రిజిస్ట్రేషన్ పూర్తయితేనే ట్రాక్టర్‌ను డెలివరీ ఇవ్వాలని శ్రీకాళహస్తి మోటారు వాహన తనిఖీ అధికారి దామోదర్‌నాయుడు ఆదేశించారు. పట్టణంలోని ట్రాక్టర్ షోరూం డీలర్లతో శనివారం సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ట్రాక్టర్ షోరూం నిర్వాహకులు వాహనాన్ని డెలివరీ చేసే సమయంలో ఖచ్చితంగా రిజిస్ట్రేషన్ చేసి ఇవ్వాలన్నారు. చాలా ట్రాక్టర్లు పట్టణంలో నెంబర్లు లేకుండా తిరుగుతున్నాయన్నారు. ప్రమాదం సంభవిస్తే రిజిస్ట్రేషన్ లేకపోతే బీమా వర్తించదని తెలిపారు. రిజిస్ట్రేషన్ చేయని పక్షంలో జరిమానా విధిస్తామన్నారు.



ట్రాక్టర్ షోరూం నిర్వాహకులతో మాట్లాడుతున్న దామోదర్‌నాయుడు

పది పరీక్షలకు సర్వం సిద్ధం

శ్రీకాళహస్తి: పట్టణంలో సోమవారం నుంచి జరిగే పదవ తరగతి పరీక్షలకు సర్వం సిద్ధం చేశామని ఎంఈవో బాలయ్య తెలిపారు. ఈ మేరకు శనివారం ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. పట్టణంలోని 12 కేంద్రాల్లో పదవ తరగతి పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 2,044 మంది విద్యార్థులు పరీక్షలు రాస్తారని చెప్పారు. ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు జరుగుతాయన్నారు. విద్యార్థులు అరగంట ముందుగా పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలన్నారు.

పరీక్ష కేంద్రం	విద్యార్థుల సంఖ్య
ఏపీటీడబ్ల్యూఆర్ఎస్ టీజీపీవో కాలనీ	180
నారాయణ ఇంగ్లీష్ మీడియం స్కూల్	200
భాస్కరపేట ఉన్నత పాఠశాల	121
బాబుఅగ్రహారం ఉన్నత పాఠశాల	123
జెడ్పీ బాలుర ఉన్నత పాఠశాల(ఏ)	130
జెడ్పీ బాలుర ఉన్నత పాఠశాల(బి)సెంటర్	118
జెడ్పీ బాలికల ఉన్నత పాఠశాల ఏ సెంటర్	177
జెడ్పీ బాలికల ఉన్నత పాఠశాల బి సెంటర్	170
సరస్వతిబాయి ఉన్నత పాఠశాల	170
చైతన్య టాలెంట్ ఈఎం హైస్కూల్	200
ఎంజీఎం పాఠశాల	240
భాష్యం పాఠశాల	215

ఉద్యోగ మేళాలో 25 మంది ఎంపిక



ఎంపికైన వారితో అధ్యాపకులు

శ్రీకాళహస్తి: పట్టణంలోని ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాలలో శనివారం జేకేసీ, ఏపీఎస్ఎస్‌డీ ఆధ్వర్యంలో ఐదు పరిశ్రమల ప్రతినిధులు ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఇందులో 50 మంది యువతీ యువకులు పాల్గొనగా అందులో 25మంది ఎంపికయ్యారు. ఎంపికై న వారికి ప్రిన్సిపల్ నాగరాజునాయుడు నియామక పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ నరసింహవర్మ, జేకేసీ కో–ఆర్డినేటర్ గంగారామ్, అధ్యాపకులు సతీష్, గిరిజమ్మ, పరిశ్రమల ప్రతినిధులు పాల్గొన్నారు.

ముక్కంటి సేవలో బొమ్మన కుటుంబ సభ్యులు



ఆలయం వద్ద అశ్విని కుమార్ తదితరులు

శ్రీకాళహస్తి: జ్ఞానప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వరస్వామిని శనివారం రాష్ట్ర దేవాంగ సంక్షేమ సంఘం సభ్యులు, శ్రీశైల శ్రీనివాస ఉమా రామలింగేశ్వర నిత్యాన్నదాన దేవాంగ సత్రం కమిటీ అధ్యక్షులు బొమ్మన దుర్గాప్రసాద్ కుమారుడు అశ్వినికుమార్, స్వర్ణరేఖ దర్శించుకున్నారు. దక్షిణ గోపురం వద్ద ఆలయ అధికారులు వారికి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం మృత్యుంజయస్వామి సన్నిధి వద్ద వేదపండితులు వారిని ఆశీర్వదించి స్వామి అమ్మవార్ల జ్ఞాపిక, తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర దేవాంగ సంక్షేమ సంఘం యువజన విభాగం అధ్యక్షులు పులి రామచంద్ర పాల్గొన్నారు.

పాలకులకు దళితులంటే చిన్నచూపు

శ్రీకాళహస్తి: పాలకులకు దళితులంటే చిన్నచూపనీ, దళిత వాడల్లో నేటికీ గుడి, బడి, శ్మశానాలకు సరైన దారి సౌకర్యం కల్పించలేదని సీపీఎం ప్రాంతీయ కార్యదర్శి గంధం మణి ఆగ్రహం వ్యక్తం చేశారు. తొట్టంబేడు మండలం చియ్యవరంలో మూడో రోజు సీపీఎం ప్రజా చైతన్య యాత్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. చియ్యవరం దళితవాడ విద్యార్థులు ఉన్నత పాఠశాలకు వెళ్లేందుకు సరైన దారి సౌకర్యం లేదన్నారు. దళితవాడ వీధుల్లో మురుగునీరు ఏరులై పారుతోందనీ, గ్రామస్తులు వ్యాధుల బారిన పడుతున్నారని వాపోయారు. జిల్లా కలెక్టర్ ఆర్వో ప్లాంట్ ఏర్పాటుకు అనుమతినిచ్చినా అధికారులు ఇప్పటివరకు ఆ దిశగా చర్యలు చేపట్ట లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. పాలకులు ఇకనైనా దళితుల బాగోగుల గురించి ఆలోచించాలని విజ్ఞప్తి చేశారు. నాయకులు పెనగడం గురవయ్య, వై కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పరీక్ష కేంద్రాల పరిశీలన

రేణిగుంట (శ్రీకాళహస్తి రూరల్): పదవ తరగతి పరీక్ష కేంద్రాలను శనివారం రేణిగుంట ఎంఈఓలు ఇందిరా దేవి, రంగనాథయ్య పరిశీలించారు. ఎంఈఓ ఇందిరా దేవి మాట్లాడుతూ మండలంలో మొత్తం ఏడు పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మొత్తం 1,138 విద్యార్థులు పదో తరగతి పరీక్షలు రాస్తున్నారని అందులో బాలికలు 478 మంది, బాలలు 661 మంది ఉన్నారని అన్నారు. విద్యార్థులు పరీక్ష సమయానికి ఒక గంట ముందు కేంద్రం వద్దకు చేరుకోవాలని, అరగంట ముందుగా పరీక్ష కేంద్రంలోకి అనుమతి ఇస్తారని సూచించారు. విద్యార్థులు సకాలంలో పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని కోరారు.



శ్రీ నాగార్జున పబ్లిక్ స్కూల్లోని పరీక్ష కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఎంఈఓలు

స్కిట్ కళాశాలలో శక్తి యాప్‌పై అవగాహన



విద్యార్థులకు శక్తి యాప్‌పై అవగాహన కల్పిస్తున్న పోలీసులు

శ్రీకాళహస్తి: పట్టణంలోని స్కిట్ నర్సింగ్ కళాశాలలో శనివారం శ్రీకాళహస్తి రెండవ పట్టణ పోలీసుల ఆధ్వర్యంలో శక్తి యాప్‌పై అవగాహన కల్పించారు. ప్రతి విద్యార్థి తమ ఫోన్‌లో యాప్‌ను డౌన్ చేసుకుని, ఎలా ఉపయోగించాలో వివరించారు. ఈ కార్యక్రమంలో 2వ పట్టణ పోలీసులు పాల్గొన్నారు. ఒకటో పట్టణ పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఎన్టీఆర్ పార్కులో శనివారం వృద్ధులతో సీఐ గోపి సంభాషించారు. అక్కడ ఉన్న సౌకర్యాలను ఆరా తీశారు.

గుట్టుగా.. ఇసుక గుట్టలు!



చంద్రగిరి నియోజకవర్గంలో ఇసుకాసురులు రెచ్చిపోతున్నారు. ప్రధానంగా టీడీపీకి చెందిన ఓ కీలక నాయకుడి సమీప బంధువు ఇష్టారాజ్యంగా స్వర్ణముఖి దోచేసుకుంటున్నారు. చివరకు శ్మశానాలను సైతం ఇసుక డంప్‌లుగా మార్చేసుకుంటున్నారు. తిరుపతి రూరల్ మండలం పుదిపట్ల, చెర్లోపల్లె శ్మశాన వాటికలను ఇసుక నిల్వలతో నింపేశారు. కళ్లెదుటే గుట్టలు గుట్టలుగా ఇసుక కనిపిస్తున్నా. అధికారులు చూసీచూడనట్టు వ్యవహరిస్తున్నారు. సుమారు వారం రోజులుగా లారీల్లో ఇసుక తరలిపోతున్నప్పటికీ అధికారులు పట్టించుకోకపోవడంపై స్థానికులు మండిపడుతున్నారు. సోషల్ మీడియాల్లో ఇసుక నిల్వల దృశ్యాలు వైరల్‌గా మారినప్పటికీ ఎవరూ అటువైపు కన్నెత్తి చూడకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

–సాక్షి టాస్క్‌ఫోర్స్

డ్రైనేజీల నిర్మాణానికి వినతి

వరదయ్యపాళెం: మేజర్ పంచాయతీ వరదయ్యపాళెంలో పూర్తిస్థాయిలో డ్రైనేజీలు నిర్మించాలని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం కోరారు. శనివారం ఈ మేరకు తుడా వైస్ చైర్మన్ మౌర్యతో కలిసి గోవర్ధనపురం, బస్టాండ్ ప్రాంతాల్లో పర్యటించారు. అలాగే అరణియార్ ప్రాజెక్టు వద్ద తుడా నిధులతో చేపట్టిన అభివృద్ధి పనులకు అదనపు నిధులు మంజూరు చేయాలని విన్నవించారు. దీనిపై తుడా వైస్ చైర్మన్ సానుకూలంగా స్పందించారు. తహసీల్దార్ రాజశేఖర్, డీటీ వెంకటసుబ్బయ్య, ఎస్ఐ మల్లికార్జున, టీడీపీ మండల అధ్యక్షుడు యుగంధర్ రెడ్డి, క్లస్టర్ ఇన్‌చార్జి నిర్మల్, బీజేపీ నేతలు దిలీప్ రాయల్, గుత్తి త్యాగరాజు పాల్గొన్నారు.



తుడా వైస్ చైర్మన్‌తో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఆదిమూలం

క్లుప్తంగా

ఇంటి పట్టాల కోసం నిరసన



మోకాళ్లపై నిలబడి నిరసన తెలుపుతున్న దళితులు

బుచ్చినాయుడుకండ్రిగ: మండలంలోని కనమనంబేడు దళితులు తహసీల్దార్ కార్యాలయం వద్ద చేపట్టిన రిలే నిరాహారదీక్షలో భాగంగా నాలుగో రోజు శనివారం మోకాళ్లపై నిలబడి నిరసన తెలిపారు. వారు మాట్లాడుతూ కనమనంబేడు రెవెన్యూలోని 252, 253, 254 సర్వే నంబర్లలోని ప్రభుత్వ భూములను ఇంటి స్థలాల కోసం స్వాధీనం చేసుకున్నామని, వాటికి వెంటనే పట్టాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి ధర్మయ్య, గ్రామస్తులు రమణయ్య, సుబ్రమణ్యం, వీరాస్వామి, మణి, గుర్రమ్మ పాల్గొన్నారు.

వాడీవేడిగా మండల మీట్



అధికారులను ప్రశ్నిస్తున్న సర్పంచ్ రవిరెడ్డి

సత్యవేడు: మండల పరిషత్ కార్యాలయంలో శనివారం వాడివేడిగా మండల సర్వ సభ్య సమావేశం జరిగింది. ఎంపీపీ వి.ప్రతిమ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు ఏ. రవిరెడ్డి మాట్లాడుతూ అధికారిక కార్యక్రమాలకు సర్పంచ్‌లను ఎందుకు పిలవడం లేదని ప్రశ్నించారు. తమ పదవీకాలం ముగిసిపోయిందని భావిస్తున్నారా అంటూ మండిపడ్డారు. దీనిపై ఎంపీడీఓ స్పందిస్తూ సర్పంచ్‌లను గౌరవిస్తామని, మరోసారి పొరబాట్లు జరగకుండా చూసుకుంటామని తెలిపారు. ఎంపీపీ మాట్లాడుతూ సభ్యులు ప్రస్తావించే సమస్యలను పరిష్కరించే దిశగా అధికారులు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. సమావేశంలో సర్పంచ్ గోవిందస్వామి, ఎంపీడీఓ చంద్రశేఖర్, ఎంఈఓ రవి, కో–ఆప్షన్ సభ్యులు మస్తానీ, పీఆర్ ఏఈ ఇబ్రహీంఖాన్, ఏపీఓ కృష్ణయ్య, సుబ్రమణ్యం,డాక్టర్ దయాకర్, ఏఈ భానుప్రకాష్ ఏఓ మురళి పాల్గొన్నారు.


వైభవంగా ఊంజల్‌సేవ



విశేషాలంకరణలో దేవదేవేరులు

నారాయణవనం: పద్మావతీ సమేత కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం సాయంత్రం వైభవంగా ఊంజల్‌సేవ నిర్వహించారు. అనంతరం తిరుచ్చి వాహనంపై శ్రీదేవి భూదేవీ సమేత కల్యాణ వెంకటేశ్వరస్వామిని కొలువుదీర్చి ఊరేగించారు. ఆలయ అధికారులు నాగరాజు, భరత్, ప్రధాన అర్చకుడు శ్రీధరభట్టాచార్య పాల్గొన్నారు.

శాస్త్రోక్తంగా శనీశ్వరస్వామికి తైలాభిషేకం



ప్రత్యేక అలంకారంలో శనీశ్వరస్వామి

శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన శనీశ్వరస్వామికి శనివారం శాస్త్రోక్తంగా ప్రత్యేక పూజలు చేశారు. స్వామివారికి నువ్వుల నూనె, మంచినూనె, పాలు, పెరుగు, చందనం, నారికేళం, కలశ జలాలతో అభిషేకం చేశారు. అనంతరం స్వామివారిని పలు పుష్పాలతో విశేషంగా అలంకరించారు. విశేష పూజలు నిర్వహించి ధూప, దీప నైవేద్యాలు సమర్పించారు. భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో ఆలయ అధికారులు, అర్చకులు పాల్గొన్నారు.



ప్రతిజ్ఞ చేయిస్తున్న తహసీల్దార్



మొక్క నాటుతున్న ఎంఈఓ మునిసుబ్రమణ్యం



పోలీసుస్టేషన్ ఆవరణను శుభ్రం చేస్తున్న ఎస్ఐ, సిబ్బంది



గుత్తివారిపల్లిలోని ఎస్‌డబ్ల్యూపీసీ కేంద్రంలో గోపీచంద్

రసాభాసగా స్వర్ణాంధ్ర

- రేణిగుంటలో అధికారులను నిలదీసిన స్థానికులు
- పలుచోట్ల ప్రతిజ్ఞలు, ర్యాలీలు

రేణిగుంట (శ్రీకాళహస్తి రూరల్): ప్రతి నెలా మూడో శనివారం నిర్వహిస్తున్న స్వర్ణాంధ్ర–స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం రేణిగుంట పంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమం రసాభాసగా ముగిసింది. సర్పంచ్ నగేషం అధ్యక్షతన స్వర్ణాంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్లాస్టిక్ నివారణపై ఈవో మాట్లాడుతూ పంచాయతీ అధికారులు సచివాలయ సిబ్బంది పట్టణంలోని షాపుల వద్దకు వెళ్లి ప్లాస్టిక్ వాడకుండా మొదటి హెచ్చరిక జారీ చేయాలని సూచించారు. వారు వినని పక్షంలో ఒకటో తేదీ నుంచి జరిమానా వేద్దామని సభలో తెలపడంతో స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కనీసం వ్యాపారులకు, స్థానికులకు ఎటువంటి అవగాహన కల్పించకుండా వార్నింగ్ ఇద్దాం , జరిమానా వేస్తాం అనేది ఎంతవరకు సమంజసమని నిలదీశారు. ఈవోపీఆర్‌డీ ప్రభురావు కలగజేసుకొని నచ్చచెప్పడంతో స్థానికులు శాంతించారు. ఈవోపీఆర్డీ మాట్లాడుతూ స్వర్ణాంధ్ర–స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టిందని వాటిని ప్రజల్లోకి తీసుకువెళ్లాల్సిన బాధ్యత మనందరి పైన ఉందని అన్నారు. అవగాహనతోనే ప్లాస్టిక్ నివారణ సాధ్యమవుతుందని తెలిపారు. కార్యక్రమంలో ఎస్‌డబ్ల్యూపీసీ జిల్లా రీసెర్చ్ పర్సన్ భరత్ కుమార్, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ రవి పాల్గొన్నారు.



రేణిగుంట: ప్లాస్టిక్ నిషేధంపై ఈవో మణిని నిలదీస్తున్న స్థానికుడు

బాధ్యతగా పర్యావరణ పరిరక్షణ

బుచ్చినాయుడుకండ్రిగ: పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలని ఎంఈఓ–2 మునిసుబ్రమణ్యం కోరారు. శనివారం చిన్నపాలేడు ప్రాథమిక పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఆయన మాట్లాడుతూ మొక్కలు నాటి వాటిని సంరక్షిస్తే ఎంతో మేలు చేకూరుతుందని తెలిపారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయిని శైలజ, ఉపాధ్యాయుడు ప్రభాకర్‌నాయుడు, సర్పంచ్ రత్నమ్మ పాల్గొన్నారు.

మహిళలతోనే స్వచ్ఛాంధ్ర సాధ్యం

రేణిగుంట (శ్రీకాళహస్తి రూరల్): స్వర్ణాంధ్ర–స్వచ్ఛాంధ్ర కార్యక్రమం విజయవంతం కావాలంటే ప్రధానంగా మహిళలతోనే సాధ్యమవుతుందని ఎస్ఆర్ఈజీఎస్ స్టేట్ క్వాలిటీ కంట్రోల్ అధికారి గోపీచంద్ అన్నారు. ప్రతి నెలా మూడో శనివారం నిర్వహించే స్వర్ణాంధ్ర–స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం రేణిగుంట మండలంలో ప్లాస్టిక్ నివారణపై సదస్సులు నిర్వహించి అవగాహన ర్యాలీలు చేశారు. గుత్తివారిపల్లి ఎస్‌డబ్ల్యూపీసీలో జరిగిన కార్యక్రమంలో గోపీచంద్ పాల్గొన్నారు. గ్రామంలో ఉపాధి హామీ పథకంలో జరిగిన వివిధ పనులను పరిశీలించారు. ఏపీఓ జ్యోతిశ్రీ, టెక్నికల్ అసిస్టెంట్లు మల్లేశ్వరి, లీల, జేఈ జయంతి, సెక్రటరీ అమ్ములు, చంద్రిక, సర్పంచ్ మంజుల, మునస్వామి నాయుడు పాల్గొన్నారు.

అవగాహన ర్యాలీ

మండలంలోని వెంకటాపురం పంచాయతీలో కార్యదర్శి హరి, సర్పంచ్ సుశీల ఆధ్వర్యంలో స్వర్ణాంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎస్‌వీ ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులతో గ్రామంలో ప్లాస్టిక్ నివారణపై అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు.

పరిశుభ్రత.. అందరి బాధ్యత

బుచ్చినాయుడుకండ్రిగ: పరిసరాల పరిశుభ్రతను అందరూ బాధ్యతగా తీసుకోవాలని ఎంపీడీఓ త్రివిక్రమ్‌రావు కోరారు. స్వచ్ఛ ఆంధ్ర, స్వచ్ఛ దివస్‌లో భాగంగా శనివారం బుచ్చినాయుడుకండ్రిగ జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులతో కలసి ర్యాలీ నిర్వహించారు. ఎంపీడీఓ మాట్లాడుతూ ప్రజలకు తడి, పొడి చెత్తపై అవగాహన కల్పించాలని సూచించారు. చెత్తను వీధుల్లో పడేయకుండా పారిశుధ్య కార్మికులకు అందించాలని స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఎంఈఓ రవీంద్రనాథ్, కార్యదర్శి సుబ్రమణ్యం, ఉప సర్పంచ్ మునిరాజా పాల్గొన్నారు.

పోలీసుస్టేషన్ వద్ద..

స్థానిక పోలీసుస్టేషన్ పరిసరాలను ఎస్ఐ విశ్వనాథనాయుడు ఆధ్వర్యంలో సిబ్బంది శుభ్రం చేశారు. చెత్త, చెదారాలను తొలగించారు. ప్రతి నెల మూడో శనివారం స్వచ్ఛాంధ్రలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఎస్ఐ పిలుపునిచ్చారు.

నారాయణవనం: సత్యవేడు మండల పరిషత్ కార్యాలయంలో స్వచ్ఛ ఆంధ్ర- స్వచ్ఛ దివస్ కింద ప్రత్యేక సమావేశం నిర్వహించారు. అనతరం ర్యాలీ చేపట్టారు. ఎంపీపీ ప్రతిమా సుశీల్‌కుమార్, కో–ఆప్షన్ సభ్యులు మస్తానమ్మ, ఎంపీటీసీ సభ్యులు బాలయ్య, సరవస, సెల్వి, ఇంద్రాణి, సర్పంచులు రవిరెడ్డి, మధుబాల, గోవిందస్వామి, శేఖర్, శివరంజని పాల్గొన్నారు.

నారాయణవనం: పంచాయతీ కార్యాలయంలో స్థానికులు, మహిళలతో పరిసరాల పరిశుభ్రతపై ప్రతిజ్ఞ చేయించారు. తహసీల్దార్ జయరాములు, ఎంపీడీఓ గుణశేఖర్, పంచాయతీ కార్యదర్శి షణ్ముగం ఆధ్వర్యంలో ర్యాలీ చేపట్టారు.

వీధులు శుభ్రం చేయరే!

రేణిగుంట పంచాయతీలో అధికారుల తీరు దారుణంగా ఉంది. ప్రజలకు ఎటువంటి అవగాహన కల్పించకుండా ప్లాస్టిక్ వాడడంపై ఫైన్లు వేస్తామని ప్రకటించడం దారుణం. వీధుల్లో చెత్త, కాలువలు శుభ్రం చేయలేని అధికారులు ప్రజలను తప్పుపట్టడం ఎంత వరకు సమంజసం. ముందుగా ప్లాస్టిక్ వాడకంపై వ్యాపారులకు, ప్రజలకు అవగాహన కల్పించాలి.

–త్యాగరాజు స్థానికుడు రేణిగుంట

దోమల నివారణకు చర్యలేవి

పంచాయతీలో ఎక్కడ చెత్త అక్కడే ఉంది. కాలువల్లో విపరీతంగా మురుగు ఉండడంతో దోమలకు కేంద్రంగా మారుతున్నాయి. ఎండాకాలం ఆరుబయటకు రావాలంటేనే దోమల బెడద విపరీతంగా ఉంది. దోమల నివారణకు ఏమి చర్యలు తీసుకున్నారో అధికారులు తెలియజేయాలి. అధికారులకు ఆదాయం పైన ఉండే శ్రద్ధ పారిశుధ్య పనులుపై చూపించలేకపోవటం విడ్డూరంగా ఉంది.

–రాజేశ్వరి, ఎంపీటీసీ, రేణిగుంట



సత్యవేడులో ర్యాలీ నిర్వహిస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు



వెంకటాపురంలో ప్లాస్టిక్ నివారణపై అవగాహన ర్యాలీ



బీఎన్ కండ్రిగ: ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు, అధికారులు

పరీక్ష సామగ్రి పంపిణీ

రేణిగుంట (శ్రీకాళహస్తి రూరల్): విద్యతోనే అన్ని రంగాల్లో సమగ్ర అభివృద్ధి సుసాధ్యమని మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ప్రతినిధులు అన్నారు. రేణిగుంట విమానాశ్రయం సమీపంలోని ప్రభుత్వ గిరిజన సాంఘిక సంక్షేమ వసతి గృహంలోని 65 మంది పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష సామగ్రిని ఉచితంగా పంపిణీ చేశారు. మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో శనివారం ఎంఈఓలు ఇందిరాదేవి, రంగనాథ్ చేతుల మీదుగా పరీక్ష సామగ్రిని అందించారు. ఎంఈఓ ఇందిరాదేవి మాట్లాడుతూ పరీక్షల సమయంలో ఎటువంటి మానసిక ఒత్తిడికి లోనవ్వకుండా ఏకాగ్రతతో పరీక్ష రాయాలని అన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ హరిబాబు, మానవతా ప్రతినిధులు భార్గవ, మాధవ నాయుడు, సుకుమార్ రాజు, వేణుగోపాల్, పద్మనాభం తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు పరీక్ష సామగ్రి పంపిణీ చేస్తున్న మానవతా సంస్థ ప్రతినిధులు

రిజిస్ట్రేషన్ పూర్తయితేనే ట్రాక్టర్ డెలివరీ

శ్రీకాళహస్తి: వాహన రిజిస్ట్రేషన్ పూర్తయితేనే ట్రాక్టర్‌ను డెలివరీ ఇవ్వాలని శ్రీకాళహస్తి మోటారు వాహన తనిఖీ అధికారి దామోదర్‌నాయుడు ఆదేశించారు. పట్టణంలోని ట్రాక్టర్ షోరూం డీలర్లతో శనివారం సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ట్రాక్టర్ షోరూం నిర్వాహకులు వాహనాన్ని డెలివరీ చేసే సమయంలో ఖచ్చితంగా రిజిస్ట్రేషన్ చేసి ఇవ్వాలన్నారు. చాలా ట్రాక్టర్లు పట్టణంలో నెంబర్లు లేకుండా తిరుగుతున్నాయన్నారు. ప్రమాదం సంభవిస్తే రిజిస్ట్రేషన్ లేకపోతే బీమా వర్తించదని తెలిపారు. రిజిస్ట్రేషన్ చేయని పక్షంలో జరిమానా విధిస్తామన్నారు.



ట్రాక్టర్ షోరూం నిర్వాహకులతో మాట్లాడుతున్న దామోదర్‌నాయుడు

పది పరీక్షలకు సర్వం సిద్ధం

శ్రీకాళహస్తి: పట్టణంలో సోమవారం నుంచి జరిగే పదవ తరగతి పరీక్షలకు సర్వం సిద్ధం చేశామని ఎంఈవో బాలయ్య తెలిపారు. ఈ మేరకు శనివారం ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. పట్టణంలోని 12 కేంద్రాల్లో పదవ తరగతి పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 2,044 మంది విద్యార్థులు పరీక్షలు రాస్తారని చెప్పారు. ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు జరుగుతాయన్నారు. విద్యార్థులు అరగంట ముందుగా పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలన్నారు.

పరీక్ష కేంద్రం	విద్యార్థుల సంఖ్య
ఏపీటీడబ్ల్యూఆర్ఎస్ టీజీపీవో కాలనీ	180
నారాయణ ఇంగ్లీష్ మీడియం స్కూల్	200
భాస్కరపేట ఉన్నత పాఠశాల	121
బాబుఅగ్రహారం ఉన్నత పాఠశాల	123
జెడ్పీ బాలుర ఉన్నత పాఠశాల(ఏ)	130
జెడ్పీ బాలుర ఉన్నత పాఠశాల(బి)సెంటర్	118
జెడ్పీ బాలికల ఉన్నత పాఠశాల ఏ సెంటర్	177
జెడ్పీ బాలికల ఉన్నత పాఠశాల బి సెంటర్	170
సరస్వతిబాయి ఉన్నత పాఠశాల	170
చైతన్య టాలెంట్ ఈఎం హైస్కూల్	200
ఎంజీఎం పాఠశాల	240
భాష్యం పాఠశాల	215

ఉద్యోగ మేళాలో 25 మంది ఎంపిక



ఎంపికైన వారితో అధ్యాపకులు

శ్రీకాళహస్తి: పట్టణంలోని ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాలలో శనివారం జేకేసీ, ఏపీఎస్ఎస్‌డీ ఆధ్వర్యంలో ఐదు పరిశ్రమల ప్రతినిధులు ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఇందులో 50 మంది యువతీ యువకులు పాల్గొనగా అందులో 25మంది ఎంపికయ్యారు. ఎంపికైన వారికి ప్రిన్సిపల్ నాగరాజునాయుడు నియామక పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ నరసింహ వర్మ, జేకేసీ కో–ఆర్డినేటర్ గంగారామ్, అధ్యాపకులు సతీష్, గిరిజమ్మ, పరిశ్రమల ప్రతినిధులు పాల్గొన్నారు.

ముక్కంటి సేవలో బొమ్మన కుటుంబ సభ్యులు



ఆలయం వద్ద అశ్విని కుమార్ తదితరులు

శ్రీకాళహస్తి: జ్ఞానప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వరస్వామిని శనివారం రాష్ట్ర దేవాంగ సంక్షేమ సంఘం సభ్యులు, శ్రీశైల శ్రీనివాస ఉమా రామలింగేశ్వర నిత్యాన్నదాన దేవాంగ సత్రం కమిటీ అధ్యక్షులు బొమ్మన దుర్గాప్రసాద్ కుమారుడు అశ్వినికుమార్, స్వర్ణరేఖ దర్శించుకున్నారు. దక్షిణ గోపురం వద్ద ఆలయ అధికారులు వారికి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం మృత్యుంజయస్వామి సన్నిధి వద్ద వేదపండితులు వారిని ఆశీర్వదించి స్వామి అమ్మవార్ల జ్ఞాపిక, తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర దేవాంగ సంక్షేమ సంఘం యువజన విభాగం అధ్యక్షులు పులి రామచంద్ర పాల్గొన్నారు.

పాలకులకు దళితులంటే చిన్నచూపు

శ్రీకాళహస్తి: పాలకులకు దళితులంటే చిన్నచూపనీ, దళిత వాడల్లో నేటికీ గుడి, బడి, శ్మశానాలకు సరైన దారి సౌకర్యం కల్పించలేదని సీపీఎం ప్రాంతీయ కార్యదర్శి గంధం మణి ఆగ్రహం వ్యక్తం చేశారు. తొట్టంబేడు మండలం చియ్యవరంలో మూడో రోజు సీపీఎం ప్రజా చైతన్య యాత్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. చియ్యవరం దళితవాడ విద్యార్థులు ఉన్నత పాఠశాలకు వెళ్లేందుకు సరైన దారి సౌకర్యం లేదన్నారు. దళితవాడ వీధుల్లో మురుగునీరు ఏరులై పారుతోందనీ, గ్రామస్తులు వ్యాధుల బారిన పడుతున్నారని వాపోయారు. జిల్లా కలెక్టర్ ఆర్వో ప్లాంట్ ఏర్పాటుకు అనుమతినిచ్చినా అధికారులు ఇప్పటివరకు ఆ దిశగా చర్యలు చేపట్ట లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. పాలకులు ఇకనైనా దళితుల బాగోగుల గురించి ఆలోచించాలని విజ్ఞప్తి చేశారు. నాయకులు పెనగడం గురవయ్య, వై కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పరీక్ష కేంద్రాల పరిశీలన

రేణిగుంట (శ్రీకాళహస్తి రూరల్): పదవ తరగతి పరీక్ష కేంద్రాలను శనివారం రేణిగుంట ఎంఈఓలు ఇందిరా దేవి, రంగనాథయ్య పరిశీలించారు. ఎంఈఓ ఇందిరా దేవి మాట్లాడుతూ మండలంలో మొత్తం ఏడు పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మొత్తం 1,138 విద్యార్థులు పదో తరగతి పరీక్షలు రాస్తున్నారని అందులో బాలికలు 478 మంది, బాలలు 661 మంది ఉన్నారని అన్నారు. విద్యార్థులు పరీక్ష సమయానికి ఒక గంట ముందు కేంద్రం వద్దకు చేరుకోవాలని, అరగంట ముందుగా పరీక్ష కేంద్రంలోకి అనుమతి ఇస్తారని సూచించారు. విద్యార్థులు సకాలంలో పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని కోరారు.



శ్రీ నాగార్జున పబ్లిక్ స్కూల్లోని పరీక్ష కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఎంఈఓలు

స్కిట్ కళాశాలలో శక్తి యాప్‌పై అవగాహన



విద్యార్థులకు శక్తి యాప్‌పై అవగాహన కల్పిస్తున్న పోలీసులు

శ్రీకాళహస్తి: పట్టణంలోని స్కిట్ నర్సింగ్ కళాశాలలో శనివారం శ్రీకాళహస్తి రెండవ పట్టణ పోలీసుల ఆధ్వర్యంలో శక్తి యాప్‌పై అవగాహన కల్పించారు. ప్రతి విద్యార్థి తమ ఫోన్‌లో యాప్‌ను డౌన్ చేసుకుని, ఎలా ఉపయోగించాలో వివరించారు. ఈ కార్యక్రమంలో 2వ పట్టణ పోలీసులు పాల్గొన్నారు. ఒకటో పట్టణ పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఎన్టీఆర్ పార్కులో శనివారం వృద్ధులతో సీఐ గోపి సంభాషించారు. అక్కడ ఉన్న సౌకర్యాలను ఆరా తీశారు.

గుట్టుగా.. ఇసుక గుట్టలు!



చంద్రగిరి నియోజకవర్గంలో ఇసుకాసురులు రెచ్చిపోతున్నారు. ప్రధానంగా టీడీపీకి చెందిన ఓ కీలక నాయకుడి సమీప బంధువు ఇష్టారాజ్యంగా స్వర్ణముఖిని దోచేసుకుంటున్నారు. చివరకు శ్మశానాలను సైతం ఇసుక డంప్‌లుగా మార్చేసుకుంటున్నారు. తిరుపతి రూరల్ మండలం పుదిపట్ల, చెర్లోపల్లె శ్మశాన వాటికలను ఇసుక నిల్వలతో నింపేశారు. కళ్లెదుటే గుట్టలు గుట్టలుగా ఇసుక కనిపిస్తున్నా అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారు. సుమారు వారం రోజులుగా లారీల్లో ఇసుక తరలిపోతున్నప్పటికీ అధికారులు పట్టించుకోకపోవడంపై స్థానికులు మండిపడుతున్నారు. సోషల్ మీడియాల్లో ఇసుక నిల్వల దృశ్యాలు వైరల్‌గా మారినప్పటికీ ఎవరూ అటువైపు కన్నెత్తి చూడకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

–సాక్షి టాస్క్‌ఫోర్స్

డ్రైనేజీల నిర్మాణానికి వినతి

వరదయ్యపాళెం: మేజర్ పంచాయతీ వరదయ్యపాళెంలో పూర్తిస్థాయిలో డ్రైనేజీలు నిర్మించాలని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం కోరారు. శనివారం ఈ మేరకు తుడా వైస్ చైర్మన్ మౌర్యతో కలిసి గోవర్ధనపురం, బస్టాండ్ ప్రాంతాల్లో పర్యటించారు. అలాగే అరణియార్ ప్రాజెక్టు వద్ద తుడా నిధులతో చేపట్టిన అభివృద్ధి పనులకు అదనపు నిధులు మంజూరు చేయాలని విన్నవించారు. దీనిపై తుడా వైస్ చైర్మన్ సానుకూలంగా స్పందించారు. తహసీల్దార్ రాజశేఖర్, డీటీ వెంకటసుబ్బయ్య, ఎస్ఐ మల్లికార్జున, టీడీపీ మండల అధ్యక్షుడు యుగంధర్ రెడ్డి, క్లస్టర్ ఇన్‌చార్జి నిర్మల్, బీజేపీ నేతలు దిలీప్ రాయల్, గుత్తి త్యాగరాజు పాల్గొన్నారు.



తుడా వైస్ చైర్మన్‌తో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఆదిమూలం